# CLEP TELUGU

# PORTFOLIO

## పోర్ట్ ఫోలియో అంశాలు

1. **ఇతివృత్తం ఆధారంగా పాఠ్యాంశాల ఎంపికలో గల ఉద్దేశాల పై సమీక్ష**

## మూడవ తరగతి

## తెలుగు తోట

**పాఠం:** తెలుగు తల్లి

**ఇతివృత్తం:** దేశభక్తి

మొదట సరళమైన గేయం ద్వారా పాఠం ప్రారంభం చేయడానికి, తెలుగుభాష గొప్ప తనం, తెలుగు జాతి పట్ల అభిమానం పెంపొందే విధంగా ఉంది. పిల్లలకు చిన్న తనం నుండే దేశభక్తిని పెంపొందే విధంగా పాఠం రూపకల్పన చేశారు. సోదరభావం పెంపొందింప చేయడం. నేటి పిల్లలు రేపటి పౌరులుగా తీర్చిదిద్దడం కోసం ఈ ఇతివృత్తం ఎంతో ఉపకరిస్తుంది.

**పాఠం:** మర్యాద చేద్దాం

**ఇతివృత్తం**: హాస్యం

పిల్లల్ని కడుపుబ్బ నవ్వించే విధంగా రూపకల్పన చేశారు. పిల్లలు హాస్యం ద్వారా ఆహ్లాదపరచడం. ఇటువంటి అభ్యాసం నందు పిల్లలు చురుకుగా పాల్గొంటారు. ఆనందకర జీవనం అలవర్చుకుంటారు.

**పాఠం:** నా బాల్యం

**ఇతివృత్తం**: కళలు

పిల్లలకు కళలు పరిచయం చేయడం. ఆటలు పట్ల ఆసక్తి కలిగించడం. వస్తువులు తయారీ విధానాన్ని సొంతంగా నేర్చుకోవడానికి ఈ అంశం ఎంతో దోహదపడుతుంది.

**పాఠం:** పొడుపు విడుపు

**ఇతివృత్తం**: బాషాభిరుచి

సంభాషణ నైపుణ్యం అభివృద్ధి చేయడం. పిల్లలకు బాషాభిరుచి కలిగించడం. పిల్లలకు పొడుపు కథలపై ఆశక్తి కలిగించడం. నాటకీకరణ అలవాటు చేయడం. రసానుభూతి కలిగించుట.

**పాఠం:** మంచి బాలుడు

**ఇతివృత్తం:** మానవతా విలువలు పెంపొందడం

పిల్లలు చిన్నతనంలోనే తోటివారి పట్ల ప్రేమ, దయ, కష్టాల్లో ఉన్న వారికి ఆదుకోవాలనే తపన కలుగుతుంది. సాటి మనుషులను సహాయ పడే గుణం అలవడుతుంది. సమాజ నిర్మాణంలో భాగస్వామి చేయాలి.

**పాఠం:** మా వూరి ఏరు

**ఇతివృత్తం:** ప్రకృతి వర్ణన

ప్రకృతి వనరులను గుర్తించగలరు.పిల్లలు పెరుగుతున్నప్పుడు తన చుట్టూ ఉన్న ప్రకృతిలో మార్పులు, ప్రకృతి వల్ల ఉపయోగాలు తెలుసుకుంటారు. ప్రకృతి పట్ల ప్రేమ పెంచుకుంటారు. భాషాభివృద్ధి, ఆనందానుభూతిని పొందుతారు.

**పాఠం:** తొలి పండుగ

**ఇతివృత్తం:** సంస్కృతి సంప్రదాయాలు

పాఠంతో పాటు మానవ సంబంధాలు సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకొని భిన్న వర్గాల మధ్య జీవనం సాగించే విధానాన్ని అలవాటు చేసుకుంటారు. వివిధ సామర్థ్యాలు అలవాటు చేసుకుంటారు. పెద్దలను గౌరవించడం, సమాజంలో పరిస్థితులను అర్థం చేసుకుని మనుగడ సాధిస్తారు.

2. **3 వ తరగతి విద్యార్థుల స్వీయ రచన సామర్థ్యం కృత్యాలు.**

**1.** కింది పదాల ఆధారంగా 'వర్షం' కు సంబంధించిన రెండు వాక్యాలు రాయండి.




ఉదా॥ వర్షం జోరుగా కురిసింది.

1. ...............................................

2. ...............................................

**2.** కింది పద్య పాదాలకు భావాలు సొంత మాటల్లో రాయండి.

1. బహుళ కావ్యములను పరికింపగావచ్చు.
2. 'సాధనమున పనులు సమకూరు ధరలోన'.
3. 'స్వార్థపరతకంటె చావులేదు'

ఆ) వేమన చదువు గురించి ఏమని చెప్పాడో రాయండి.

ఇ) 'దేశ సేవకంటె' పద్య భావాన్ని మీ సొంత మాటల్లో రాయండి.



## 3.వ్యూహాలు

### ఈ మాసపు పాట

పిల్లలు అమితంగా ఇష్టపడే ఒక భాషాప్రక్రియ పాట. పాటలలోని లయ పిల్లల మనసులను తాకుతుంది. పాటలలోని పదజాలాన్ని పిల్లలు త్వరగా పట్టుకోగలుగుతారు. పాఠ్యపుస్తకాలలో పిల్లలు పాడుకోగలిగే దేశభక్తి గేయాలు, ప్రకృతి గీతాలు, లలిత గీతాలు పొందుపరచడం జరిగింది. అవన్నీ తెలుగు కవులు రాసినవి. ఉపాధ్యాయులు ఈ పాటలన్నింటినీ పిల్లలతో పాడించాలి.

**అభ్యాసాల స్వభావం:**

• పాట/గేయం ప్రధానంగా దేశభక్తి, ప్రకృతి, లలితగీతంగా ఉంటాయి.

· కొన్ని సందర్భాలలో అభినయం జోడించి పాడే విధంగా ఉంటాయి.

• మరికొన్ని సందర్భాలలో హావభావాలు జోడించి పాడే విధంగా ఉంటాయి.

• సంగీతపరంగా అనునయిస్తూ పాడే విధంగా ఉంటాయి.

### తరగతి గదిలో ఎలా నిర్వహించాలి:

పిల్లలను "U" ఆకారంలో కూర్చోబెట్టాలి

గేయం/పాటను ఒక చార్టుపై / నల్లబల్లపై నెల అంతా ఉండేలా ప్రదర్శించాలి

ఉపాధ్యాయుడు గేయ పాదాలను / గేయాన్ని కనీసం 2 సార్లు పాడి వినిపించాలి

· అవసరమైన చోట అభినయం / హావభావాలు జోడిస్తూ పాడి చూపాలి

• ఆ పాట /గేయానికి సాంకేతికత అనగా సంగీతపరంగా, లేదా యూట్యూబ్ లో అభించే సంగీతం సహకారంతో పాడించాలి

· సమయం లభించినప్పుడు ఆయా నెలలోని ఆయా పాట / గేయాన్ని వినిపించుకొనే అవకాశంగా ఉంది

· శనివారం సందడి'లో ఈ అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### ఈ మాసపు కథ

పాఠాలు పిల్లలకు ఇతివృత్తాలను, ప్రక్రియలను, భాషనూ పరిచయం చేస్తే కథలు భాషాభిరుచిని పెంపొందింపజేస్తాయి. కథలు పిల్లలను ఒక ఊహా ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఒక తన్మయత్వానికి, అనుభూతికి గురిచేస్తాయి. తాము చూడని సన్నివేశాలు, పాత్రలు, సంఘటనలు కథల్లో ఎదురయినప్పుడు పిల్లలు వాటిని నిజజీవిత సన్నివేశాలతో పోల్చుకుంటారు. కథలను సొంత మాటలలో చెప్పేటప్పుడు తమకు తెలిసిన భాషలో, వర్ణనలో ఆ కథల్ని తిరిగి చెబుతారు. పిల్లలు పాఠకులుగా, భాషాభిమానులుగా మారడానికి కథలు, వ్యాసాలు ఎంతగానో దోహదపడతాయి.

**అభ్యాసాల స్వభావం:**

- కథ పిల్లలకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇవ్వాలి

· తమ లోకానికి దగ్గరగా ఉండాలి

- తిరిగి చెప్పేటందుకు వీలుగా కథనం ఉండాలి

**తరగతి గదిలో ఎలా నిర్వహించాలి:**

· హావభావాలతో చెప్పాలి.

· కథ చెబుతున్న మధ్య లో ప్రశ్నలు అడగాలి.

· కథ ఉత్తేజాన్ని కల్గేలా ఉండాలి.

కథ వారి సొంత మాటల్లో చెప్పించాలి.

ధన్యవాదాలు